RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in




సంపుటి -13 సంచిక - 442 | 6 గురువారం ఆగస్టు 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--



## కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌తో రేవంత్ రెడ్డి భేటీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తిన పర్యటన రాజకీయంగా, అభివృద్ధి పరంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఉదయం కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో సమావేశమైన రేవంత్ రెడ్డి... రాష్ట్రానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న పలు కీలక ప్రాజెక్టులకు తక్షణమే అటవీ, పర్యావరణ క్లియరెన్స్ ఇచ్చి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్న ఈ సమావేశం అనంతరం, సీఎం జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ కానున్నారు. గోదావరి-కృష్ణా నదీ జలాల పంపిణీ, ఆంధ్రప్రదేశ్‌తో ఉన్న జల వివాదాలు, కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణ వంటి ప్రాధాన్యత కలిగిన అంశాలపై చర్చించనున్నారు.కేంద్ర మంత్రులతో వరుస సమావేశాల అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధిష్ఠాన పెద్దలతో భేటీ కానున్నట్లు సమాచారం. పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో మంత్రివర్గ కూర్పును విజయవంతంగా కొలిక్కి తెచ్చిన హైకమాండ్, ఇప్పుడు తెలంగాణలో కూడా పెండింగ్‌లో ఉన్న కేబినెట్ విస్తరణపై దృష్టి సారించింది. రాజీనామా బెదిరింపులకు వెనక్కి తగ్గకుండా కర్ణాటకలో ప్రయోగించిన 'కఠిన వైఖరి' ఫార్ములానే తెలంగాణలోనూ వర్తింపజేసి, మంత్రిపదవుల ఆశావహుల అసంతృప్తులకు చెక్ పెట్టాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది. ఈ భేటీ తర్వాత తెలంగాణ కేబినెట్ విస్తరణపై ఏఐసీసీ నుంచి కీలక ప్రకటన వెలువడే అవకాశాలు ఉండటంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# నాకు 8 సెకన్‌లలో నిద్రపడుతుంది..

## - ఎన్డీయే రాజ్యసభ సభ్యులతో ప్రధాని మోదీ



ఎన్డీయే నుంచి కొత్తగా రాజ్యసభ కు ఎన్నికైన ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ పలు కీలక సూచనలు చేశారు. బుధవారం పార్లమెంట్ సమావేశాలకు ముందు అల్పాహారం సందర్భంగా ఆయన కొత్త ఎంపీలతో దాదాపు గంటపాటు సమావేశమయ్యారు. జూన్‌లో జరిగిన రాజ్యసభ ఎన్నికల తర్వాత తొలిసారిగా పార్లమెంటులో అడుగుపెట్టిన ఎంపీలలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు కూడా ఉన్నారు. వ్యక్తిగత ప్రవర్తన సహా రాజ్యసభలో ప్రతిపక్షాలతో ఎలా వ్యవహరించాలనే అంశాలపై వారికి మోదీ దిశానిర్దేశం చేశారు.వీలైనంత వరకు సభకే ఎక్కువ సమయం కేటాయించాలని, 100 శాతం అటెండెన్స్ ఉండేలా చూసుకోవాలని ఎన్డీయే ఎంపీలకు ప్రధాని సూచించారు. సొంత పార్టీ నేతల నుంచే కాకుండా ప్రతిపక్ష ఎంపీల నుంచి కూడా మంచి విషయాలను నేర్చుకోవాలని హితవుపలికారు. తన వ్యక్తిగత దినచర్య గురించి పలువురు ఎంపీలు అడుగగా ప్రధాని స్పందించారు. తాను నిద్రకు ఉపక్రమిస్తే ఎనిమిది సెకన్లలోపే నిద్ర పట్టేస్తుందని చెప్పారు. రోజుకు కేవలం మూడు గంటలు మాత్రమే నిద్రపోతానని తెలిపారు. జీవితంలో ఉత్తమ ఫలితాలు సాధించాలంటే వర్తమానంలో జీవించడం ఎంతో ముఖ్యమని ప్రధాని అన్నారు. ఈ క్రమంలో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.విదేశీ పర్యటనల గురించి మాట్లాడుతూ విమానం ఎక్కిన వెంటనే తాను వెళ్తున్న దేశం కాలమానానికి తగ్గట్టుగా గడియారంలో సమయాన్ని సర్దుబాటు చేసుకుంటానని ప్రధాని తెలిపారు. దానివల్ల ఏ దేశానికి వెళ్లినా ఎటువంటి ఇబ్బంది ఉండదని చెప్పారు.

## నిరసనల్లో పాల్గొనే యువత పట్ల అత్యంత సహనంతో వ్యవహరించాలి: సుప్రీంకోర్టు



కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థి ఆందోళనలు, వాటి సందర్భంగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. నిరసనల్లో పాల్గొంటున్న విద్యార్థుల పట్ల అధికారులు అత్యంత విచక్షణతో, సహనంతో వ్యవహరించాలని స్పష్టం చేసింది. హింసను అదుపు చేసే నెపంతో భద్రతా బలగాలు కూడా అంతే తీవ్రస్థాయిలో ఎదురుదాడికి దిగితే పరిస్థితులు మరింత దారి తప్పే ప్రమాదముందని హెచ్చరించింది.దేశ రాజధాని ఢిల్లీతో పాటు బీహార్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్‌లలో సీజేపీ చేపట్టిన ఆందోళనలు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయని, జులై 20 నాటి నిరసనల్లో రాళ్లదాడి, హింస కారణంగా సార్వజనిక ఆస్తులకు జరిగిన నష్టానికి ఆ సంస్థనే బాధ్యులను చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కొత్త అర్జీని కూడా ఢిల్లీ తదితర ప్రాంతాల్లోని విద్యార్థి ఆందోళనలకు సంబంధించిన ప్రధాన కేసులతో సుప్రీంకోర్టు జతచేసింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాంతియుత ప్రదర్శనల సమయంలో పోలీసులు అత్యంత సంయమనం పాటించాలని సూచించిన సీజేఐ... యువత హింసాత్మక మార్గాల వైపు వెళ్లకుండా చూడటమే అధికారుల ప్రాథమిక విధి అని పేర్కొన్నారు. యువకులు అసలు ఏం కోరుకుంటున్నారు, వారి ఆవేదనకు కారణమేంటో ఓపికగా వినడమే అన్ని సమస్యలకు అత్యంత శక్తివంతమైన పరిష్కారమని వ్యాఖ్యానించారు. అయితే శాంతిభద్రతలను కాపాడే క్రమంలో లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల విచక్షణపై తమకు నమ్మకం ఉందని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నివేదికలను పరిశీలించిన పిమ్మటే ఈ విషయంలో తదుపరి నిర్ణయం తీసుకోనున్నట్లు ధర్మాసనం తెలిపింది.

## ఏపీలో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకానికి ప్రతిపాదనలు




అమరావతి ' ఏపీలోని ప్రభుత్వ పాఠశాలల్లో 6,534 మంది అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను ఒప్పంద ప్రాతిపదికన నియమించాలని విద్యాశాఖ ప్రతిపాదించింది. ఈ నియామకాల ద్వారా స్కూల్ అసిస్టెంట్లకు నెలకు ₹12,500, ఎస్జీటీలకు ₹10,000 చొప్పున వేతనం చెల్లించనున్నారు. ఆదర్శ పాఠశాలల సంఖ్య పెరగడంతో ఈసారి ఖాళీలు భారీగా పెరిగాయి. ఇన్‌స్ట్రక్టర్ల భర్తీ పూర్తయిన వెంటనే బదిలీపై నిలిచిపోయిన 723 మంది టీచర్లను రిలీవ్ చేయాలని విద్యాశాఖ యోచిస్తోంది.

## తెలంగాణలో ఎమర్జెన్సీకి ఇక ఒకే నంబర్..

### డయల్ 112తో అన్ని సేవలు




తెలంగాణలో అత్యవసర సేవల కోసం ఇకపై ఒకే నంబర్ అందుబాటులో ఉంటుంది. ఇప్పటి వరకు పోలీసులకు 100, అంబులెన్స్, అగ్నిమాపక సేవలకు వేర్వేరు నంబర్లను ఉపయోగించగా, ఇక నుంచి వాటన్నింటికీ డయల్ 112 అమల్లోకి వచ్చింది. హైదరాబాద్‌లో కొత్త ఎమర్జెన్సీ కాల్ సెంటర్‌ను డీజీపీ సీవీ ఆనంద్ ప్రారంభించారు.కొత్త విధానంతో పోలీసు, అంబులెన్స్, అగ్నిమాపక సహా ఇతర అత్యవసర సేవలు ఒకే వేదికపైకి వస్తాయి. రోడ్డు ప్రమాదాలు, దోపిడీలు, గొడవలు, మహిళలపై వేధింపుల వంటి అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేస్తే వెంటనే స్పందన లభించేలా వ్యవస్థను రూపొందించినట్లు డీజీపీ తెలిపారు.ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి కాల్స్‌ను పర్యవేక్షిస్తారు. 112కు ఫోన్ వచ్చిన వెంటనే కాలర్ వివరాలు, లొకేషన్‌ను గుర్తించి సమీప పోలీస్ స్టేషన్, అగ్నిమాపక సిబ్బంది, అవసరమైన బృందాలకు సమాచారం పంపిస్తారు. దీంతో సహాయక చర్యలు మరింత వేగంగా ప్రారంభమవుతాయని అధికారులు చెబుతున్నారు.డయల్ 112 సేవలు రోజుకు 24 గంటలు, ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి. భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను మరింత విస్తృతంగా వినియోగించి అత్యవసర సేవల సామర్థ్యాన్ని పెంచాలని తెలంగాణ పోలీస్ శాఖ లక్ష్యంగా పెట్టుకున్నట్లు డీజీపీ వెల్లడించారు.

## సమ్మక్క-సారక్క ప్రాజెక్టుపై చంద్రబాబుతో

# రేవంత్ కుమ్మక్కయ్యారా?

### : హరీశ్ రావు ఘాటు వ్యాఖ్యలు



కర్ణాటకలో జరిగిన ముగ్గురు ముఖ్యమంత్రుల భేటీ అనంతరం సమ్మక్క-సారక్క (సమ్మక్క సాగర్) ప్రాజెక్టుకు చెందిన తెలంగాణ వాటా నీళ్లను ఆంధ్రప్రదేశ్‌కు దారాదత్తం చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధపడిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... తెలంగాణ ప్రజలకు సంబంధించిన అత్యంత కీలకమైన నీటి హక్కులపై కాంగ్రెస్ ప్రభుత్వం మౌనం వహించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కర్ణాటకలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక సీఎంల సమావేశం, తుంగభద్ర గేట్ల ప్రారంభోత్సవం తర్వాత సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి మన రాష్ట్రానికి చెందిన 47 టీఎంసీల వాటాను ఏపీ కోసం వదులుకోవడానికి సిద్ధపడ్డారనే వార్తలు నెట్టింట వ్యాపిస్తున్నాయని... దీనిపై సీఎం రేవంత్ రెడ్డి నోరు విప్పాలని డిమాండ్ చేశారు. గోదావరి నదీ యాజమాన్య బోర్డు అజెండాలో సమ్మక్క సాగర్‌కు 47 టీఎంసీలు కేటాయించే ప్రసక్తే లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసినా, ఈ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కనీసం స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని మండిపడ్డారు.తమ కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే సమ్మక్క సాగర్ 47 టీఎంసీల ప్రాజెక్టుకు అవసరమైన అన్ని రకాల కేంద్ర అనుమతులు తీసుకొచ్చామని హరీశ్ రావు గుర్తుచేశారు. ఆఖరికి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గానికి కూడా ఫలాలను అందించే ఈ నీటి కేటాయింపులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా వదులుకుంటుందని ప్రశ్నించారు. చంద్రబాబు మళ్లీ తెలంగాణ ప్రజల నోటికాడి ముద్దను లాక్కునేందుకు కుట్రలు పన్నుతున్నారని, తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకునేలా కేంద్రానికి లేఖలు రాయడమే కాకుండా బోర్డు సమావేశాల్లో పాత అనుమతులను రద్దు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని మండిపడ్డారు. పోరాటాలతో సాధించుకున్న తెలంగాణకు నీటి విషయంలో అన్యాయం జరిగితే సహించేది లేదని, జాగ్రత్తగా ఉండాలని చంద్రబాబును ఈ సందర్భంగా హెచ్చరించారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# కా,,యానాల మల్లారెడ్డి ఉద్యమ స్ఫూర్తితో ఫాసిస్ట్ విధానాలపై ఉద్యమిద్దాం

## CPI (M`L) న్యూడెమోక్రసీ




హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఇరిగి అశోక్ కామ్రేడ్ యానాల మల్లారెడ్డి అందించిన స్ఫూర్తితో దేశంలో బీజేపీ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఫాసిస్ట్ విధానాలపై ఉద్యమించాలని సీపీఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి లు పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, రైతు-కూలీ సంఘం వ్యవస్థాపకుడు, సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా సీనియర్ నాయకుడు కామ్రేడ్ యానాల మల్లారెడ్డి 24 వ వర్ధంతి సందర్భంగా ఊట్కూరు గ్రామంలో మంగళవారం రాత్రి సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కామ్రేడ్ మల్లారెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ప్రదర్శన నిర్వహించి గ్రూప్ మీటింగ్ పెట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ..పోలీస్ పటేల్ కుమారుడుగా అగ్రకుల, ధనిక రైతు కుటుంబంలో పుట్టిన యానాల మల్లారెడ్డి పిడితుల పక్షాన నిలబడి పోరాటం చేశాడని అన్నారు. నిజాం నిరంకుశ విధానాలకు, అరాచకాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వంలో జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నకిరేకల్ తాలుకా ఉద్యమానికి వెన్నెముకగా పనిచేశాడని అన్నారు. బాంచెన్ దొర నీ కాల్మోక్కుతా అన్న చేతులతోనే బందూకులు అందించి నిజాం సైన్యాన్ని తరిమికొట్టారని అన్నారు. ఊట్కూరు మల్లారెడ్డి అంటే దొరలకు, పటేల్ సైన్యానికి చేమటలు పట్టేవని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటానికి విద్రోహం తలపెట్టిన సీపీఐ, సీపీఎం రివిజనిస్ట్ విధానాలను తిరస్కరించి సరైన విప్లవ పంథా వైపు నిలబడినాడని అన్నారు. రాజ్య నిర్బంధం ,శత్రు దాడులను ఎదుర్కొని నమ్మిన ఆశయం కోసం తన చివరి మజిలీ వరకు దోపిడీపై తిరుగుబాటు జెండ ఎత్తాడని పేర్కొన్నారు. వర్గపోరాటంలో రైతు-కూలీ సంఘాల పాత్ర ఎలా ఉండాలో ఆచరించి నిరూపించాడని అన్నారు. ముఖ్యంగా నిర్బంధం సమయంలో మల్లారెడ్డి చూపిన తెగువను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మల్లారెడ్డి అందించిన పోరాట స్ఫూర్తితో దోపిడీ, పీడన, అసమానతలను అంతమొందించే వరకు పోరాడాలని పిలుపు నిచ్చారు. భూమిలేని నిరుపేదలకు దున్నేవానికి భూమి కావాలని ప్రజా ఉద్యమాలను నిర్మాణం చేసి వందలాది ఎకరాల భూములను ప్రజలకు పంచిన చరిత్ర ఆయనకి దక్కిందని అన్నారు. మల్లారెడ్డి స్ఫూర్తితో నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకువస్తుందని మండిపడ్డారు. ప్రజలపై పన్నుల భారం వేసి కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇచ్చిన ఘనుడు మోడీ అని ఏద్దేవా చేశాడు. రైతు నల్లచట్టాలు, కార్మిక, విద్యార్థి, యువజన, మహిళా, ప్రజా వ్యతిరేక చట్టాలతో నాజీ హిట్లర్ పాలనను బీజేపీ కొనసాగిస్తుందని మండిపడ్డారు. మోడీ ఫాసిస్ట్ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వేముల శంకర్, గ్రామ పార్టీ కార్యదర్శి రావుల లింగయ్య, ఏ.ఐ.కే.ఎం.ఎస్ సహాయ కార్యదర్శులు సిలువేరు జానయ్య, అంబటి కృష్ణమూర్తి, పి.వై.యల్ జిల్లా ఉపాధ్యక్షులు బండారు వెంకన్న, జిల్లా నాయకులు అంబటి నర్సయ్య, పిట్టల అనిల్, పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలె పవన్,నాయకులు మోజెష్, ఐ.ఎఫ్.టీ.యూ నాయకులు చింతల ప్రభాకర్, శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

...ఇట్లు...
రావుల లింగయ్య
సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ
గ్రామ కమిటీ కార్యదర్శి
ఊట్కూరు

---

హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్ తేదీ:-05-08-2026 నాడు రఘునాథ్ పల్లి మండలంలోని ఎర్రగడ్డ తండా, రామరాయణి బంగ్లా, మేకల గట్టు, మండల గూడెం,మరియు గిద్ద బండ తండ గ్రామాలల్లో పర్యటించి నెలకొన్న సమస్యలను బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న)గారు మరియు బిజెపి నాయకులు అడిగి తెలుసుకున్నారు. వెంకటేశ్వర్లు (వెంకన్న) గారు మాట్లాడుతూ ఇంటర్నల్ రోడ్ల సౌకర్యం లేదు,లింక్ రోడ్ల సౌకర్యం లేదు, ఆయకట్టు రోడ్ల సౌకర్యం లేదు,రైతు లకు సాగునీరు సమస్య ఉన్నందున రిజర్వాయర్ నుండి చెరువులు మరియు కుంటలు నీటితో నింపాలని అన్నారు. ఈ గ్రామాలల్లోనే కాకుండా స్టేషన్గన్పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయి.గతంలో పది సంవత్సరాలు బి ఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఈ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిన ఏమాత్రం కూడా అభివృద్ధి జరగలేదు అని అన్నారు.ఎర్రగడ్డ తండా నుండి ఆర్ ఆర్ బంగ్లా మీదుగా మండల గూడెం వరకు బి టి రోడ్డు వేస్తామని కంకర పరిచి వదిలి పెట్టడంతో గత రెండు సంవత్సరాలుగా చుట్టుపక్క గ్రామాల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అదే విధంగా ఎర్రగడ్డ తండ నుండి జి బి తండా మీదుగా మచ్చు పహాడ్ మెయిన్ రోడ్డుకు వెళ్లే రోడ్డుపై కంకర పోయడంతో ప్రయాణం చేసే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఈ సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని పెరుమాండ్ల వెంకటేశ్వర్లు(వెంకన్న) గారు డిమాండ్ చేశారు. స్టేషన్గన్పూర్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజల అండదండలతో గెలిచి రాష్ట్రంలోనే ముఖ్యమైన ఉప ముఖ్యమంత్రి పదవులు చేసిన కడియం శ్రీహరి గారు మరియు రాజయ్య గారు నియోజకవర్గ అభివృద్ధిని మరిచినారు.



ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుప్పాల వేణు కుమార్ కిసాన్ మండల అధ్యక్షులు తోట మహేష్ యాదవ్ సీనియర్ నాయకులు కల్వగురి ప్రభాకర్ మేడిపల్లి వెంకటేశ్వర్లు సిరిగే శ్రీను ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్ బూత్ అధ్యక్షులు వల్లాల శ్రీనివాస్ గణేష్ తోట రాములు తోట రాజు బక్క దేవరాజు బక్క మహేష్ బక్కరాజలింగం తిరుపతి స్థానికులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ముప్పై ఏళ్ల దర్గా రోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం..

### - అభివృద్ధి నిరోధకులను ప్రజలు తిరస్కరించాలి: ఎమ్మెల్యే నాయిని..

### - రూ.50 లక్షలతో సీసీ రోడ్డు, రూ.30 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని..

### - విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహార చెక్కు అందజేతడ

హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ
హనుమకొండ, ఆగస్టు 5: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా 48వ డివిజన్ పరిధిలో గత మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కాజీపేట దర్గా రోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, రూ.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. అనంతరం దర్గా ఉత్సవాల సమయంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.30 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు..శంకుస్థాపనల అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాజీపేట దర్గా రోడ్ సమస్య దశాబ్దాలుగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపారు. బోడగుట్ట, కడిపికొండ, ఇందిరానగర్ తదితర ప్రాంతాలకు వెళ్లే వేలాది మంది ప్రజలు ఈ రహదారిపై ఆధారపడుతున్నారని, గతంలో ఈ సమస్యపై అనేక ధర్నాలు, ఆందోళనలు, పోలీసు పికెటింగ్‌లు జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. దర్గా పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో సమస్యకు పరిష్కారం లభించడం సంతోషకరమని అన్నారు. నెల రోజుల్లో రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన గడువు విధించినట్లు తెలిపారు.
అదేవిధంగా ఆర్ఈసీ రోడ్ నుంచి బయటకు వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధికి సుమారు రూ.20 కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ఆ ప్రతిపాదనలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని, ఎంపీ డాక్టర్ కావ్యతో పాటు సంబంధిత మంత్రులతో కూడా ఈ అంశంపై చర్చించినట్లు వెల్లడించారు.
నియోజకవర్గంలో ప్రతి గల్లీలో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల కల్పనతో ప్రజా సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అయితే అభివృద్ధిని చూసి ఓర్వలేని కొందరు ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తాము తీసుకొచ్చిన అభివృద్ధి పనులపై కూడా నిరాధార ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు.దర్గా రోడ్, కాజీపేట బస్టాండ్, రైల్వే ఓవర్ బ్రిడ్జి వంటి దశాబ్దాల సమస్యలను పరిష్కరించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే, కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న పనుల విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులు, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధిని కూడా కొందరు కావాలనే అడ్డుకున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజల సంక్షేమం కంటే రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్న ఇలాంటి అభివృద్ధి నిరోధకులను ప్రజలు గుర్తించాలని పిలుపునిచ్చారు.వరంగల్ నగరం అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, గత రెండున్నర సంవత్సరాల్లో అనేక కీలక సమస్యలకు పరిష్కారం చూపామని తెలిపారు. ముప్పై సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్న ప్రభుత్వం పనితీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అభివృద్ధిని అడ్డుకునే శక్తులను ప్రజలు తిరస్కరించి, అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజల్లో ఆదరణ పెరగడం స్థానికంగా బీజేపీ,దీ=హా పార్టీ నాయకులు ప్రజలను తప్పు ద్రోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.అనంతరం ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన పోతురవేణ శివకుమార్ కుటుంబానికి అండగా నిలిచేందుకు విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన రూ.5 లక్షల ఆర్థిక పరిహార చెక్కును ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.



# ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం

### - శాయంపేట(హ) శ్రీ పాంచాల రాయస్వామి దేవాలయ దక్షిణ ద్వారానికి ఇత్తడి తొడుగు పనులకు సముద్రాల యాకస్వామి చేయూత



గీసుకొండ, ఆగస్టు 5 హైదరాబాద్ ఎస్టేట్: గీసుకొండ మండలం శాయంపేట (హవేలీ) గ్రామంలోని పురాతన శ్రీ ఆది మహాలక్ష్మి సమేత శ్రీ పాంచాల రాయస్వామి దేవాలయ అభివృద్ధికి గ్రామానికి చెందిన రిటైర్డ్ రైల్వే ఉద్యోగి సముద్రాల యాకస్వామి రూ.లక్ష విరాళం ప్రకటించారు. దేవాలయం దక్షిణ ద్వారానికి ఇత్తడి తొడుగు ఏర్పాటు కోసం తొలి విడతగా రూ.50 వేల విరాళాన్ని అందజేశారు. ఈ పనులకు సుమారు రూ.1.50 లక్షల వ్యయం కానుండగా, మిగిలిన మొత్తాన్ని శ్రీ నాగేంద్రస్వామి దేవాలయ భక్త మండలి సమకూర్చనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విరాళం అందజేసిన కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొండపాక రాజగోపాలాచార్యులు, గీసుకొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దాడి శివ, గ్రామ సర్పంచ్ గాలి యాకయ్య, ఉపసర్పంచ్ ఊరుగొండ అనితమురళి, వార్డు సభ్యులు జూల రమేష్, తాళ్లపెల్లి చంద్రమోహన్, గ్రామస్థులు కందకట్ల లక్ష్మణ్, తండా యాకయ్య, అల్లం చిరంజీవి, వెలిశోజు సాయి తదితరులు పాల్గొన్నారు.

# కట్టమల్లన్న ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం

### - దూపకుంట, గాడిపెల్లిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





వరంగల్, ఆగస్టు 5 హైదరాబాద్ ఎస్టేట్: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ కట్టమల్లన్న దేవాలయ అభివృద్ధి పనులతో పాటు 17వ డివిజన్ దూపకుంట గ్రామంలో మహిళా కమ్యూనిటీ భవనం, గాడిపెల్లి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. మాజీ మేయర్ గుండు సుధారాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు కట్టమల్లన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఆలయ ప్రాంగణాన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్నామని, సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అర్హతకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. రైతు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, సన్న బియ్యం పంపిణీ, హాస్టల్ విద్యార్థుల డైట్ ఛార్జీల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. డివిజన్లలో ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల విస్తరణకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ కమిటీల నియామకంపై డీసీసీ ఫోకస్

### - ఆగస్టు 15లోగా బూత్, గ్రామ, మండల కమిటీల ఏర్పాటు పూర్తి చేయాలని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదేశం



హనుమకొండ, ఆగస్టు 5 హైదరాబాద్ ఎస్టేట్: టీపీసీసీ ఆదేశాల మేరకు బూత్, గ్రామ, మండల స్థాయి కాంగ్రెస్ కమిటీల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మండల అధ్యక్షులు, ఇన్‌చార్జ్‌లను ఆదేశించారు. హనుమకొండ డీసీసీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ పల్లె శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి కూచన రవళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, ఆగస్టు 15లోగా బూత్, గ్రామ, మండల కమిటీల నియామకాన్ని పూర్తి చేయాలని సూచించారు. ప్రతి మండల కమిటీలో సభ్యుల సంఖ్య 21 మందికి మించకుండా, మహిళలకు కనీసం 30 శాతం ప్రాతినిధ్యం కల్పించాలని తెలిపారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ సామాజిక న్యాయాన్ని ప్రతిబింబించేలా కమిటీలను రూపొందించాలని సూచించారు. కమిటీల నియామకం పూర్తైన వెంటనే ఆగస్టు 15 నుంచి 31 మధ్య తొలి మండల కమిటీ సమావేశాలు నిర్వహించాలని, స్థానిక ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని వివాదాలకు తావులేకుండా అర్హులైన కార్యకర్తలకు అవకాశం కల్పించాలని కోరారు. అధిష్ఠానం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా లేని కమిటీలను ఆమోదించబోనని స్పష్టం చేశారు. సమావేశంలో పలు నియోజకవర్గాల మండల అధ్యక్షులు, ఇన్‌చార్జ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in
6 గురువారం ఆగస్టు 2026

# నూతన అధికారికి శుభాకాంక్షలు

## గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బి. సత్యవతిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ యూనియన్ నాయకులు



హనుమకొండ, ఆగస్టు 5 హైదరాబాద్ ఎస్టేట్:
హనుమకొండ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి. సత్యవతిని తెలంగాణ స్టేట్ ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ యూనియన్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధికి ఆమె సమర్థవంతమైన సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు బానోత్ పరశురాం, జిల్లా కార్యదర్శి సమయ్య రాథోడ్, వసుదాబాయి, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ఏ. కిస్తూ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాకావత్ పుల్లారావు పాల్గొన్నారు.



హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్ తేదీ:-05-08-2026 నాడు రఘునాథ్ పల్లి మండలంలోని ఎర్రగడ్డ తండా, రామరాయణి బంగ్లా, మేకల గట్టు, మండల గూడెం,మరియు గిద్ద బండ తండ గ్రామాలల్లో పర్యటించి నెలకొన్న సమస్యలను బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న)గారు మరియు బిజెపి నాయకులు అడిగి తెలుసుకున్నారు. వెంకటేశ్వర్లు (వెంకన్న) గారు మాట్లాడుతూ ఇంటర్నల్ రోడ్ల సౌకర్యం లేదు,లింక్ రోడ్ల సౌకర్యం లేదు, ఆయకట్టు రోడ్ల సౌకర్యం లేదు,రైతు లకు సాగునీరు సమస్య ఉన్నందున రిజర్వాయర్ నుండి చెరువులు మరియు కుంటలు నీటితో నింపాలని అన్నారు. ఈ గ్రామాలల్లోనే కాకుండా స్టేషన్గన్పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయి.గతంలో పది సంవత్సరాలు బి ఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఈ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిన ఏమాత్రం కూడా అభివృద్ధి జరగలేదు అని అన్నారు.ఎర్రగడ్డ తండా నుండి ఆర్ ఆర్ బంగ్లా మీదుగా మండల గూడెం వరకు బి టి రోడ్డు వేస్తామని కంకర పరిచి వదిలి పెట్టడంతో గత రెండు సంవత్సరాలుగా చుట్టుపక్క గ్రామాల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అదే విధంగా ఎర్రగడ్డ తండ నుండి జి బి తండా మీదుగా మచ్చు పహాడ్ మెయిన్ రోడ్డుకు వెళ్లే రోడ్డుపై కంకర పోయడంతో ప్రయాణం చేసే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఈ సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని పెరుమాండ్ల వెంకటేశ్వర్లు(వెంకన్న) గారు డిమాండ్ చేశారు. స్టేషన్గన్పూర్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజల అండదండలతో గెలిచి రాష్ట్రంలోనే ముఖ్యమైన ఉప ముఖ్యమంత్రి పదవులు చేసిన కడియం శ్రీహరి గారు మరియు రాజయ్య గారు నియోజకవర్గ అభివృద్ధిని మరిచినారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుప్పాల వేణు కుమార్ కిసాన్ మండల అధ్యక్షులు తోట మహేష్ యాదవ్ సీనియర్ నాయకులు కల్పగురి ప్రభాకర్ మేడిపల్లి వెంకటేశ్వర్లు సిరిగే శ్రీను ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్ బూత్ అధ్యక్షులు వల్లాల శ్రీనివాస్ గణేష్ తోట రాములు తోట రాజు బక్క దేవరాజు బక్క మహేష్ బక్కరాజలింగం తిరుపతి స్థానికులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆగస్టు 10లోపు ఓటరు జాబితా సవరణ పూర్తి చేయాలి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 5:-
ఆదిభట్ల సర్కిల్-15 పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం బుధవారం రాగన్నగూడ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ బి. సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల బూత్ స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మరణించిన వ్యక్తులు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన పేర్ల తొలగింపునకు సంబంధించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును సంబంధిత ఆధారాలతో ధృవీకరించి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆగస్టు 10వ తేదీలోపు అన్ని పెండింగ్ ప్రక్రియలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఓటరు జాబితా స్వచ్ఛత, పారదర్శకతను కాపాడడం ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమని పేర్కొన్న ఆయన, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు, వారి పర్యవేక్షకులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే ప్రత్యేక సవరణ కార్యక్రమం విజయవంతమవుతుందని తెలిపారు.సమావేశంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు బి.ఎన్.కె. రమేష్, ఎస్. శ్రీనివాసులు, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, బూత్ స్థాయి అధికారులు, వివిధ రాజకీయ పార్టీల బూత్ స్థాయి ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై పలు సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. అధికారులు నిర్దేశించిన గడువులోపు ప్రక్రియను పూర్తి చేసి ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించేందుకు సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# బి ఆర్ యస్ పార్టీ నాయకుడు రాజ రమేష్ చిల్లర రాజకీయాలు మానుకోవాలి

## - మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ పైడిమల్ల నర్సింగ్



హైదరాబాద్ ఎస్టేట్ ఆగష్టు 05
మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఛైర్మన్ పైడిమల్ల నర్సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీ=ూ నాయకుడు రాజ రమేష్ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రివర్యులు, చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. గడ్డం వివేక్ వెంకటస్వామి పై, క్యాతనపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులపై, అలాగే మున్సిపల్ కమిషనర్ పై చేసిన అనుచిత, అసభ్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన ప్రతిపక్ష నాయకులు వ్యక్తిగత విమర్శలు, చౌకబారు ఆరోపణలు చేయడం వారి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజల ఆదరణ పూర్తిగా కోల్పోయిన కొందరు నాయకులు తమ ఉనికిని చాటుకోవడానికి ఇలాంటి చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీకి చైర్పర్సన్గా ఎన్నికైనది మీ సతీమణి గారేనని, ఆ రాజ్యాంగబద్ధమైన పదవికి గౌరవం ఇవ్వకుండా మీరు అధికార దుర్వినియోగ ధోరణితో వ్యవహరించడం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల తరపున మాట్లాడే బదులు బెదిరింపులు, రౌడీయిజం, అనుచిత వ్యాఖ్యలతో రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుంటే, ఆ అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలు, వ్యక్తిగత దూషణలకు దిగడం బి ఆర్ యస్ నాయకుల నైరాశ్యానికి నిదర్శనమని అన్నారు. ఎస్సీ సెల్ నాయకులు దాముక రమేష్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ వంటి ప్రభుత్వ అధికారులను బెదిరించడం, అవమానించడం ప్రజాస్వామ్యానికి, పరిపాలనా వ్యవస్థకు విరుద్ధమని పేర్కొన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే సంస్కృతిని కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. ఇకనైనా దీ=ూ నాయకులు ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా స్పందించాలి. లేనిపక్షంలో ప్రజలే తగిన సమయంలో తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులపై, ప్రజల విశ్వాసాన్ని పొందిన మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి పై ఆధారాలు లేని, అవమానకరమైన వ్యాఖ్యలు చేస్తే వాటిని రాజకీయంగా, ప్రజాస్వామ్యబద్ధంగా, చట్టపరంగా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఎదుర్కొంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ జంగం కళ, మాజీ ఎంపీటీసీ పుల్లూరి కళ్యాణ్, కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి నక్క శ్రీనివాస్, కార్యదర్శి సాయి కృష్ణ, నాయకులు నేరెళ్ల చంద్రయ్య, యువజన నాయకులు రాజ్ కుమార్, రంజిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా, డెంగ్యూపై అప్రమత్తం కావాలి

## గొర్రెకుంటలో వైద్య శిబిరం పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ రాజమౌళి



గీసుకొండ, ఆగస్టు 5 హైదరాబాద్ ఎస్టేట్:
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు గీసుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ రాజమౌళి గొర్రెకుంట గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని, డెంగ్యూ పాజిటివ్ కేసు నమోదైన ఇంటిని సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. గతంలో కీటక జనిత వ్యాధులు నమోదైన నేపథ్యంలో ఇంటింటి జ్వర సర్వే నిర్వహించి అవసరమైన రక్త పరీక్షలు చేపట్టాలని, ప్రజల్లో వ్యాధులపై విస్తృత అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో యాంటీ లార్వల్ చర్యలను ముమ్మరం చేయాలని, ప్రతి శుక్రవారం 'డ్రై డే'ను తప్పనిసరిగా పాటించాలని, గ్రామ పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా మలేరియా, డెంగ్యూ వంటి కీటక జనిత వ్యాధులను సమర్థంగా నివారించవచ్చని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ శౌర్య శరణ్య, ఎంఎల్హెచ్పీ డాక్టర్ సదానందం, సూపర్వైజర్లు కిరణ్ కుమార్, శ్యామల, హెల్త్ అసిస్టెంట్లు లక్ష్మణ్, శకుంతల, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఎన్నిక

## - విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి బొచ్చు కళ్యాణ్





పరకాల, ఆగస్టు 5 హైదరాబాద్ ఎస్టేట్:
పరకాల పట్టణంలోని సాహితీ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఎస్ఎఫ్ఐ సమావేశంలో నూతన పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, మెస్ కాస్మెటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడంతో పాటు ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. పట్టణంలోని విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడిగా బొజ్జ హేమంత్, కార్యదర్శిగా మహమ్మద్ అఫ్రోజ్, ఉపాధ్యక్షుడిగా దోమటి విశ్వంత్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొచ్చు ఈశ్వర్, జిల్లా కమిటీ సభ్యుడు సన్నీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు సుప్రీం ధర్మాసనం కోరిన బీఆర్ఎస్

## - జడ్జిల సంఖ్య పెంపు బిల్లుకు రాజ్యసభలో మద్దతు తెలిపిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



న్యూఢిల్లీ, ఆగస్టు 5 హైదరాబాద్ ఎస్టేట్:
దక్షిణ భారతదేశానికి శాశ్వత సుప్రీం కోర్టు ధర్మాసనాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సుప్రీం కోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ2026 బిల్లుపై బుధవారం రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. సుప్రీం కోర్టులో ప్రస్తుతం 92 వేలకుపైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, న్యాయమూర్తుల సంఖ్యను 33 నుంచి 37కు పెంచడం వల్ల కేసుల విచారణ వేగవంతమై, మరిన్ని ధర్మాసనాలు ఏర్పాటు చేయడంతో పాటు రాజ్యాంగ ధర్మాసనాల నిర్వహణకు కూడా అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. దక్షిణాది రాష్ట్రాల ప్రజలు ప్రతి కీలక కేసు కోసం ఢిల్లీకి వెళ్లాల్సి రావడం వల్ల ప్రయాణ, వసతి, న్యాయ వ్యయాలు అధికమవుతున్నాయని, దీంతో సామాన్య ప్రజలకు న్యాయం మరింత ఖరీదుగా మారుతోందని రవిచంద్ర పేర్కొన్నారు. న్యాయం అందరికీ సమానంగా అందాలంటే, దాన్ని పొందే అవకాశం కూడా సమానంగా ఉండాలని అన్నారు. భౌగోళిక స్థానం, మెరుగైన రవాణా సౌకర్యాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు, ఐటీ, ఫార్మా, పరిశోధన, ఏరోస్పేస్ రంగాల్లో హైదరాబాద్ సాధించిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని దక్షిణ భారతదేశానికి శాశ్వత సుప్రీం కోర్టు ధర్మాసనం ఏర్పాటుకు హైదరాబాద్ అత్యంత అనువైన నగరమని చెప్పారు. హైదరాబాద్‌లో శాశ్వత ధర్మాసనం ఏర్పాటు చేయడం తెలంగాణకే పరిమితమైన డిమాండ్ కాదని, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, లక్షద్వీప్ ప్రజల దీర్ఘకాల న్యాయమైన ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో దక్షిణాది ప్రజలకు త్వరితగతిన, తక్కువ ఖర్చుతో న్యాయం అందుబాటులోకి వస్తుందని, న్యాయవ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసే కీలక సంస్కరణగా ఇది నిలుస్తుందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభిప్రాయపడ్డారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in
6 గురువారం ఆగస్టు 2026

# విద్యతో పాటు సామాజిక చైతన్యం అవసరం

## 'స్ఫూర్తి' కార్యక్రమంలో విద్యార్థులతో మమేకమైన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వర్ధన్నపేట, ఆగస్టు 5 హైదరాబాద్ ఎస్టేట్: విద్యార్థులు విద్యతో పాటు సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకుని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో నిర్వహిస్తున్న 'స్ఫూర్తి' కార్యక్రమంలో భాగంగా బుధవారం వర్ధన్నపేట గిరిజన బాలికల గురుకుల వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమై వారి విద్యాభ్యాసం, వసతి, పౌష్టికాహారం, మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన వసతి సౌకర్యాలు






కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, అందుతున్న పౌష్టికాహారం, ఇతర సౌకర్యాలపై విద్యార్థుల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకుని తగిన సూచనలు చేశారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, విజ్ఞానం, సామాజిక బాధ్యత పెంపొందించే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విశ్వసనీయ సేవలతో ముందుకుసాగాలి

## మాగ్నస్ అసోసియేట్స్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డా. బండా ప్రకాశ్

హనుమకొండ, ఆగస్టు 5 హైదరాబాద్ ఎస్టేట్: ప్రజల విశ్వాసాన్ని సంపాదించి నాణ్యమైన సేవలు అందించే సంస్థలే వ్యాపార రంగంలో స్థిరమైన విజయాలను సాధిస్తాయని తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డా. బండా ప్రకాశ్ అన్నారు. హనుమకొండ హంటర్ రోడ్డులోని నీలిమ జంక్షన్ వద్ద మాగ్నస్ అసోసియేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, మన ఇల్లు డెవలపర్స్, ఏకర్స్ ఎన్ యార్డ్స్ సంస్థల నూతన కార్యాలయాన్ని మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మయ్యతో కలిసి బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. బండా ప్రకాశ్ మాట్లాడుతూ, వినియోగదారుల విశ్వాసమే ప్రతి సంస్థకు నిజమైన బలమని పేర్కొన్నారు. నాణ్యత, పారదర్శకత, నిబద్ధతతో సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. మాగ్నస్ అసోసియేట్స్, మన ఇల్లు డెవలపర్స్, ఏకర్స్ ఎన్ యార్డ్స్ సంస్థలు తెలంగాణ వ్యాప్తంగా తమ సేవలను విస్తరించి రియల్ ఎస్టేట్, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విశిష్ట గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ రాచర్ల రాజేష్ మాట్లాడుతూ, వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టే సేవలందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నాణ్యమైన సేవలు, పారదర్శక వ్యవహారశైలితో సంస్థను మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ఎన్. సుధాకర్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మయ్య, రాజగోపాల్, పాపయ్య, నరహరి, మేనేజర్ ఎన్. శివకుమార్, అసిస్టెంట్



మేనేజర్ జి. రవికుమార్, టి. వీణ, కాసు శ్రీకాంత్, శర్మ, అనుష, అఖిలతో పాటు సంస్థ సిబ్బంది, ప్రముఖులు పాల్గొన్నారు.

# చిట్యాల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన చిట్యాల సర్పంచ్ తౌటం లక్ష్మి

హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్

చిట్యాల, ఆగస్టు 05 : మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో చిట్యాల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, గ్రామ అభివృద్ధి అవసరాలపై గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య గారు గౌరవ ఎమ్మెల్యేకు సమగ్ర వినతిపత్రాలను అందజేశారు. వినతిపత్రాల్లో గ్రామంలో రోజురోజుకూ పెరుగుతున్న వీధి కుక్కలు, కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రస్తావించారు. అలాగే రాతిమట్ట చెరువు కట్ట నిర్మాణం, చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ (హెచ్‌డీసీ) ఏర్పాటు, ఇప్పటికే ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్‌ను ప్రజలకు





అందుబాటులోకి తీసుకురావడం, పీడియాట్రిక్ వార్డును ప్రారంభించడం, గ్రామ ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం, నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం, గ్రామంలో నెలకొన్న విద్యుత్ సరఫరా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. వినతి పత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు.

# చిట్యాల మండలం సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జి ఎస్ ఆర్...

హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్ చిట్యాల మండలం, 5 ఆగస్టు 2026

ఈరోజు బుధవారం భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు వ్యవసాయ శాఖ, ఆరోగ్య శాఖ, పశుసంవర్ధక శాఖ, మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, విద్య, విద్యుత్, మహిళా శిశు సంక్షేమ శాఖ, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, బీసీ సంక్షేమ శాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ తదితర శాఖలకు సంబంధించిన అంశాలపై అధికారులతో కలిసి సమగ్ర సమీక్ష




నిర్వహించారు. సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా, వాటిపై స్పందించిన ఎమ్మెల్యే గారు సంబంధిత అధికారులను వెంటనే చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా విద్య, వైద్యం వంటి కీలక అంశాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు చేపట్టాలని, గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రజాప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలే లక్ష్యంగా ప్రతి శాఖ అధికారి పనిచేయాలని ఎమ్మెల్యే గారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి గారు, సంబంధిత అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10లోపు ఓటరు వివరాలు ధృవీకరించండి: కలెక్టర్ పిలుపు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 5:-

రంగారెడ్డి, ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం ముగియడానికి మరో ఐదు రోజులే మిగిలి ఉన్న నేపథ్యంలో జిల్లాలోని అర్హులైన ప్రతి ఓటరు వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 10వ తేదీలోపు ఎన్యుమరేషన్ ఫారాలను సంబంధిత బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌వో) సమర్పించి ఓటరు జాబితాలో తమ పేరు నమోదు, వివరాల సరిదిద్దుకునే ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో ఇప్పటికే పేరు ఉన్నవారు కూడా తమ పేరు, చిరునామా, వయస్సు, లింగం తదితర వివరాలను ఒకసారి తప్పనిసరిగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ఏవైనా తప్పులు లేదా మార్పులు అవసరమైతే ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్‌వో), సహాయ ఎన్నికల నమోదు అధికారులు (ఏఈఆర్‌వో) లేదా బీఎల్‌వోలను సంప్రదించి గడువులోపు సవరణలు చేయించుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎన్నికల యంత్రాంగం ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఫారాల స్వీకరణతో పాటు సందేహాల నివృత్తికి అధికారులు కార్యాలయ వేళల్లో అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. ఎలాంటి వదంతులు, అపోహలను నమ్మకుండా భారత ఎన్నికల సంఘం జారీ చేసిన అధికారిక మార్గదర్శకాలను మాత్రమే అనుసరించాలని కలెక్టర్ సూచించారు. చివరి రోజు వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించడం ద్వారా రద్దీని నివారించవచ్చన్నారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదవడం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు



# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

హైదరాబాద్ ఎస్టేట్ ఆగస్టు 05 మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ లోని కాకతీయ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మందమర్రి ఏరియా జీఎం రాధాకృష్ణ ఆదేశాల మేరకు, ఏరియా హాస్పిటల్ డివై సీఎంఓ డా. మధు కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డా. లలిత పాల్గొని గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత, పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు ఇవ్వాల్సిన అవసరం, మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై వివరంగా అవగాహన కల్పించారు. అలాగే తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని, తల్లి మరియు శిశువు ఆరోగ్య పరిరక్షణలో తల్లిపాల పాత్ర అత్యంత కీలకమని వివరించారు. ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలు అందించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య శాఖ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు మరియు స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# ఇబ్రహీంపట్నం ఆర్ డి ఓ ఆఫీస్ లో డిప్యూటీ కలెక్టర్ చంద్రారెడ్డి నీ కలిసిన మొండి గౌరెల్లి సర్పంచ్

హైదరాబాద్ ఎస్టేట్ యాచారం ప్రతినిధి రామాచారి ఆగస్టు 5 యాచారం మండలం మొండి గౌరెల్లి గ్రామ సర్పంచ్ కొలను రమాదేవి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో జరిగిన సమావేశానికి తన పాలవర్గం అన్ని రాజకీయ పార్టీలు కలిసి వెళ్లారు ప్రభుత్వ అవసరాల దృష్ట్యా తీసుకుంటామన్న భూముల సర్వే నెంబరు 19 68 127 సర్వే పూర్తి కాగా వారం రోజుల క్రింద 127 సర్వేనెంబర్ లో సర్వే డీటెయిల్స్ గ్రామపంచాయతీ దగ్గర అతికించడం జరిగింది వాటిలో కొన్ని తప్పులు ఉండగా యాచారం తహసిల్దార్ కార్యాలయం ముందు సర్పంచ్ఆధ్వర్యంలో ధర్నా చేయగా ప్రస్తుతం ఉన్న ఆర్డీవో శ్రీనివాసరెడ్డి మీకు కలెక్టర్ తో మీటింగ్ ఏర్పాటు చేస్తానని మాట ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది ఆర్డీవో డిప్యూటీ కలెక్టర్ చంద్రారెడ్డి తో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ వెంటనే 127 సర్వేనెంబర్ రీ సర్వే చేయాలని చేసిన తర్వాత మరొక్క సారి మీ అందరితో సమావేశం ఏర్పాటై ఏ విషయం అనేది చెప్తామన్నారు ఇదే సమయంలో సర్పంచ్ తో కూడిన పాలకవర్గం అన్ని రాజకీయ పార్టీల నాయకులు రికార్డ్ పరంగా ఇచ్చి కబ్జాకు కూడా పూర్తి పరిహారం ఇవ్వాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డిఓ శ్రీనివాసరెడ్డి యాచారం మండలం తాహాసిల్దార్ అయ్యప్ప ఉప సర్పంచ్ బడే కుమార్ వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులు రైతులు పాల్గొన్నారు



# ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ మహేశ్వరం పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రమేష్ బదిలీ

హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి గారిని కృష్ణ చారి ఆగస్టు 5 రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం ఫీచర్ సిటీ కమిషనరేట్ ఏఎస్ఐ రమేష్ బదిలీపై శంషాబాద్ వెళు _న్నారు.. మరియు 18 మంది కానిస్టేబుల్స్ బదిలీ పై వెళ్లడం జరుగుతుంది.. మహేశ్వరం పోలీస్ స్టేషన్లో గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ రమేష్ మరియు 18 మంది కానిస్టేబుల్స్ ని అభినందిస్తూ.. ఒక్కరిమార్కు లేకుండా సేవలందించిన సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేస్తూ.. ఉన్నత స్థాయిలోకి ముందుకు వెళ్లాలని కోరుతూ.. మహేశ్వరం పోలీస్ స్టేషన్లో సేవలు అందించిన సిబ్బందిని అభినందించిన పలువురు వివిధ పార్టీ నాయకులు



# చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో సీపీ ఆకస్మిక తనిఖీ



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 5:-

ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్ బుధవారం చేవెళ్ల పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సమగ్ర తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, గ్రేవ్ (యూఐ) కేసుల దర్యాప్తు, రోడ్డు ప్రమాదాల కేసుల నమోదు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, విజిబుల్ పోలీసింగ్ అమలు, ప్రజా అవగాహన కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీటీఎన్ఎస్ వ్యవస్థ ద్వారా కేసుల నమోదు, డేటా అప్‌డేట్, వినియోగంపై ప్రత్యేకంగా పరిశీలించి మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ-సాక్ష్య యాప్ ద్వారా కేసులకు సంబంధించిన డిజిటల్ ఆధారాలను సక్రమంగా భద్రపరచాలని, పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు సైబర్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసి శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్క నాటి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీపీ యోగేష్ గౌతమ్, ఏసీపీ బి. కిషన్, ఎస్‌హెచ్‌ఓ నరేందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
# హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
6 గురువారం ఆగస్టు 2026

## జీవితాన్ని మార్చే శక్తి చదువుకే ఉంది: కేఎల్ఆర్

### - కేశంపేట కస్తూర్బా గాంధీ స్కూల్లో నైపుణ్య శిక్షణ

### - విద్యార్థులతో కలిసి కిచ్చెన్న మధ్యాహ్న భోజనం





( హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జులై 05:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...నేటి తరానికి నైపుణ్య శిక్షణతోపాటు విలువలతో కూడిన విద్యను అందించాలని లీడ్ ఇండియా అధినేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.

రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం పాటిగడ్డ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, జూనియర్ కాలేజీ (కేజీబీవీ )లో... కేఎల్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నైపుణ్య శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు మాజీ అధ్యాపకులు కేఎల్ఆర్ .

యువత బంగారు భవిష్యత్... అంతా చదువుపైనే ఆధారపడి ఉందన్నారు. ఒక్కరోజు కూడా వృధా చేయకుండా ఏరోజు చెప్పిన పాఠాలు, టీచర్ల సూచనలను అదే రోజు మననం చేసుకుని పాటించాలని కోరారు. ప్రపంచ గమనాన్ని, జీవితాన్ని ఉన్నత స్థితికి మార్చే శక్తి ఒక్క చదువుతోనే సాధ్యమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి- ( కేఎల్ఆర్ ) భవిష్యత్ తరాలకు సూచించారు

## ఎలిమినేడు పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ షూల పంపిణీ




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 5:-

ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత షూల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మంద యాదమ్మ స్థానిక సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై రామకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు షూలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యతో పాటు మంచి నడవడి, సామాజిక బాధ్యత కూడా అలవర్చుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పంటల రక్షణకు శాస్త్రవేత్తల సూచనలు

### - గీసుగొండలో క్షేత్ర పరిశీలన..

### - తెగుళ్లు, పురుగుల నివారణపై రైతులకు అవగాహన



గీసుగొండ, ఆగస్టు 5 హైదరాబాద్ ఎస్టేట్:

మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో పంటలను ఆశించే తెగుళ్లు, పురుగుల నివారణకు రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం సూచించింది. గీసుగొండ మండలంలోని గంగదేవిపల్లి, మచ్చాపూర్ గ్రామాల్లో పత్తి, వరి, మొక్కజొన్న, పసుపు, కూరగాయ పంటలను ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ మరియు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, పత్తి పంటలో రసం పీల్చే పురుగుల నివారణకు రైతులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వేపనూనె (1500 పీపీఎం) ఎకరాకు లీటరు చొప్పున లేదా అసిఫేట్ 300 గ్రాములు, ఫ్లునికామైడ్ 0.25 మి.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని తెలిపారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు, ఆకు మాడు తెగుళ్లను గుర్తించినట్లు తెలిపారు. కత్తెర పురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ ఎకరాకు 80 గ్రాములు మొవ్వులో పడే విధంగా పిచికారీ చేయాలని, ఆకు మాడు తెగులు నివారణకు ప్రాపికోనజోల్ ఎకరాకు 200 మిల్లీలీటర్ల చొప్పున వినియోగించాలని సూచించారు. ఆలస్యంగా వరి సాగు చేసే రైతులు కలుపు యాజమాన్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గడ్డి జాతి కలుపు నివారణకు ఫినాక్సీ ప్రాప్ ఈథైల్ మందును ఎకరాకు 350 మిల్లీలీటర్ల చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని, వెడల్పాటి ఆకు కలుపు, తుంగ నివారణకు తగిన మందులను సకాలంలో వినియోగించాలని సూచించారు. పసుపు పంటలో దుంప కుళ్లు, దుంప పుచ్చు తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలని శాస్త్రవేత్తలు తెలిపారు. పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సూచించిన మందులను సరైన మోతాదులో వినియోగించాలని తెలిపారు. పొటాష్ లోపం నివారణకు 13-0-45 ఎరువును 5 గ్రాములు లీటరు నీటికి కలిపి ఆకులపై పిచికారీ చేసుకోవాలని సూచించారు. శాస్త్రవేత్తల సూచనలు పాటించడం ద్వారా రైతులు పంట నష్టాలను తగ్గించుకుని మెరుగైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ రాజ్‌కుమార్, సౌందర్య, మానస, వ్యవసాయ విస్తరణ అధికారిణి ఎం. కావ్య, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## గాంధారి బోనాల జాతర ఏర్పాట్లను పరిశీలించిన పోలీసు ఉన్నతాధికారులు





హైదరాబాద్ ఎస్టేట్ ఆగస్టు 05

రామగుండం పోలీస్ కమిషనర్ అంబార్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 09న (ఆదివారం) జరగనున్న గాంధారి బోనాల జాతర ఏర్పాట్లను పోలీసు ఉన్నతాధికారులు బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి సబ్ డివిజనల్ పోలీసు అధికారి కిరణ్ కుమార్, మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమేశ్, కాసిపేట ఎస్ఐ అంజనేయులు, స్థానిక ఎస్ఐ శ్రీధర్‌లతో కలిసి జాతర ప్రాంగణాన్ని సందర్శించి భద్రతా చర్యలను సమీక్షించారు. నేషనల్ హైవేపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. జాతీయ రహదారుల సంస్థ అధికారి సునీల్ ఆధ్వర్యంలో రహదారిపై ముందస్తుగా బ్యారికేడ్లను ఏర్పాటు చేశారు. జాతరకు భారీ సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, రక్షణ మరియు ఇతర ప్రాథమిక వసతులు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జాతర ప్రశాంత వాతావరణంలో జరిగేలా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులందరూ పోలీసు శాఖ సూచించే ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, వేడుకలను విజయవంతం చేయడానికి పూర్తి సహకారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## బీజేపీ మెదక్ జిల్లా కిసాన్ మోర్చా నూతన కార్యవర్గం ఏర్పాటు

### : అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ మెదక్,



ఆగస్టు05: భారతీయ జనతా పార్టీ(బీజేపీ)మెదక్ జిల్లా కిసాన్ మోర్చా నూతన కార్యవర్గాన్ని బుధవారం నాడు మెదక్ జిల్లా బీజేపీ కార్యాలయంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ లు కిసాన్ మోర్చా మెదక్ జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. మెదక్ జిల్లా ఉపాధ్యక్షులుగా బీకొండ రాములు, పోతుల చైతన్య, ఎలకతోర్తి దుర్గయ్య, ఎన్నలింగారెడ్డి, గొల్లరాజు, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మెంగర్తి రంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులుగా పాపన్నగారి ఏసురెడ్డి, సర్పంచ్ ఆకుల రమేష్, జనార్ధన్, జిల్లా కార్యదర్శి గా కటికే కార్తిక్, పరికి నాగులు, గొల్ల గోపాల్, దుర్గాగౌడ్, కుక్కల వెంకట్, కమ్మరి వెంకటేశం, జిల్లా కోశాధికారిగా సుదర్శన్, జిల్లా అధికార ప్రతినిధి పోలీస్ దేవేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుస్తీ శంకర్, లింగాల సూర్య బాబు, మల్లంపేట చంద్రయ్య, మల్లేశం యాదవ్, సక్రు నాయక్, మన్నె అశోక్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్ మాట్లాడుతూ రైతుల కోసం రైతుల సమస్యల కోసం ఎల్లవేళలా బిజెపి పార్టీ పోరాడుతుందని పేర్కొన్నారు. నూతన కిసాన్ మోర్చా జిల్లా కమిటీకి హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గడ్డం కాశీనాథ్, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, మాజీ ప్రధాన కార్యదర్శి ఏంఎల్ఎన్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సర్పంచ్ బాలరాజు, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఖిచ్చి గ్యన్ సింగ్, జిల్లా నాయకులు సిద్ధిరాములు, మండల అధ్యక్షులు సర్పంచ్ బెండె వీణ, శ్రీనివాస్, హరీశ్ మండల ప్రధాన కార్యదర్శులు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభను విజయవంతం చేయండి బేగరి రాజు

### తెలంగాణ ముఖ చిత్రాన్ని మార్చేలా సంకల్ప సభ ఉండబోతుంది




( హైదరాబాద్ ఇస్తే రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారిఆగస్టు 05:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ లో ఆగస్టు 6 వ తేదీన హైదరాబాద్ నడిబొడ్డున సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరగనున్న సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ విజయవంతం చేయాలని చేవెళ్ల నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బేగరి రాజు అన్నారు

బుధవారం నాడు షాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ రాష్ట్ర నాయకులు ఎండి ముస్తఫా, తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ షాబాద్ మండల ఇన్చార్జ్ నవీన్ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి బేగరి రాజు, తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర నాయకులు ముస్తఫా మాట్లాడుతూ తెలంగాణ ముఖ చిత్రాన్ని మార్చేలా మహా యజ్ఞాని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అంకురార్పణ చేయబోతున్నారు అని తెలిపారు సాధించుకున్న భౌగోళిక తెలంగాణను సామాజిక న్యాయ తెలంగాణ పునర్నిర్మాణం కర్తవ్యాన్ని తన భుజానికి ఎత్తుకున్నారు సబ్బండ వర్గాల వికాసం... సాధికారతే లక్ష్యంగా గురువారం నాడు సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ నిర్వహిస్తున్నామని అన్నారు సమాజంలో అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలకు బాధ్యత ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ రాష్ట్రానికి కొత్త రాజకీయాలను పరిచయం చేస్తూ అందులో ఆయా వర్గాల వారిని భాగస్వామ్యం చేయబోతున్నామన్నారు తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం త్యాగం చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆచార్య జయంతి సందర్భంగా సభ నిర్వహిస్తున్నామని రాష్ట్ర నలుమూలల నుండి అదేవిధంగా చేవెళ్ల నియోజకవర్గం అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మున్సిపాలి అధ్యక్షులు ఎండి అన్వార్ ఖాన్ , తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్మ్ మండల మేకగూడెం బిక్షపతి, టిఆర్ఎస్ నాయకులు మలని రాజు, యండి యూనిస్, సయ్యద్ యాహియా, పాల్గొన్నారు

# సైబర్ మోసాలకు చెక్..

## - విద్యార్థుల్లో అవగాహన పెంచిన ఆమనగల్ పోలీసులు





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 5:-

ఆమనగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఆమనగల్ పోలీసులు బుధవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమం "మోసాలకు పూర్తి విరామం సైబర్ నేరాల రహిత తెలంగాణ వైపు" అనే అంశంతో జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో ఆమనగల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, ఉప పోలీసు అధికారి ఎ. సంతోష్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొని విద్యార్థులకు సైబర్ నేరాలపై విలువైన సూచనలు అందించారు. ప్రస్తుతం ఎక్కువగా జరుగుతున్న నకిలీ పెట్టుబడి పథకాల మోసాలు, పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో జరిగే మోసాలు, ఆన్‌లైన్‌లో వస్తువులు విక్రయిస్తామని చెప్పి డబ్బులు తీసుకుని సరుకులు పంపించకుండా చేసే మోసాల గురించి వివరించారు. అపరిచిత వ్యక్తులతో ఒకసారి ఉపయోగించే రహస్య సంఖ్య, బ్యాంకు ఖాతా వివరాలు, సంకేతపదాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు. పెట్టుబడులు పెట్టే ముందు సంబంధిత సంస్థ వివరాలను పూర్తిగా పరిశీలించాలని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఉద్యోగ ప్రకటనలను నమ్మి ముందస్తు చెల్లింపులు చేయవద్దని, వస్తువుల కొనుగోలు సమయంలో విశ్వసనీయ అంతర్జాల వేదికలను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సహాయ కేంద్రానికి ఫోన్ చేసి, జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదు వెబ్‌సైట్‌లో వెంటనే ఫిర్యాదు నమోదు చేయాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు, అధ్యాపకులు, పోలీసు సిబ్బందితో పాటు సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు సైబర్ భద్రతపై పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు తమ కుటుంబ సభ్యులు, స్నేహితుల్లో కూడా అవగాహన పెంచి సురక్షిత సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

# అక్షరాస్యత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 5:–
రంగారెడ్డి జిల్లాలో సెప్టెంబర్2026లో నిర్వహించనున్న మౌలిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞాన మూల్యాంకన పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డా. కిరణ్మయి అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో పరీక్ష నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై ఆమె సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డా. కిరణ్మయి మాట్లాడుతూ, జిల్లాలో అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా శిక్షణ పొందుతున్న ప్రతి అభ్యాసకుడు తప్పనిసరిగా పరీక్షకు హాజరై ఉత్తీర్ణత సాధించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పరీక్ష విధానం, ప్రశ్నపత్రం తీరు, సమయపాలన వంటి అంశాలపై అభ్యాసకులకు




పూర్తి అవగాహన కల్పించాలన్నారు. శిక్షణ కేంద్రాల్లో క్రమం తప్పకుండా తరగతులు నిర్వహించి, అవసరమైన పునశ్చరణతో పాటు ప్రత్యేక శిక్షణ అందించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షకు సంబంధించిన నమోదు ప్రక్రియ, హాజరు శాతం పెంపు, పరీక్ష కేంద్రాల ఏర్పాటు, అభ్యాసకులకు రవాణా సౌకర్యం, సమాచారాన్ని సకాలంలో చేరవేయడం వంటి అన్ని అంశాలపై సంబంధిత శాఖలు ముందస్తు కార్యాచరణ రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. గ్రామ, వార్డు స్థాయిలో అక్షరాస్యత కార్యక్రమంలో భాగస్వాములైన అన్ని శాఖలు పరస్పర సహకారంతో పనిచేసి, జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా నిలిపేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి అభ్యాసకుడు ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాసే విధంగా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వహణ అధికారి కృష్ణారెడ్డి, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట నారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి శాంతిశ్రీతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎర్రుపల కుటుంబాన్ని పరామర్శించిన మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 5:–
ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రుపల చంద్రయ్య మాతృమూర్తి ఎర్రుపల పోచమ్మ మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం మంచాల మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ఎర్రుపల కుటుంబ సభ్యులను వారి నివాసంలో పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎర్రుపల పోచమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తల్లిని కోల్పోవడం ప్రతి కుటుంబానికి అత్యంత బాధాకరమైన సంఘటన అని, ఆ లోటును ఎవరూ భర్తీ చేయలేరని అన్నారు. అయితే ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, పోచమ్మ గారి ఆదర్శాలు, కుటుంబ విలువలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. భగవంతుడు పోచమ్మ గారి ఆత్మకు శాంతిని ప్రసాదించాలని, ఆమె కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని కల్పించాలని ఆకాంక్షించారు. ఎర్రుపల కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కూడా హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొని ఎర్రుపల కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పోచమ్మ సేవలను గుర్తు చేసుకుంటూ ఆమె స్మృతులు కుటుంబ సభ్యులతో పాటు స్థానిక ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పలువురు పేర్కొన్నారు.

# ఎల్ఐసీ పరిరక్షణకు ఉద్యోగుల నిరసన

## - ప్రభుత్వ వాటాల విక్రయాలు నిలిపివేయాలి..
## - నర్సంపేటలో మధ్యాహ్న విరామ ఆందోళన

నర్సంపేట, ఆగస్టు 5 హైదరాబాద్ ఎస్టేట్:
భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ)ను బలోపేతం చేయాలని, ప్రభుత్వ వాటాల విక్రయాల ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఎల్ఐసీ ఉద్యోగులు నర్సంపేట కార్యాలయం ఎదుట మధ్యాహ్న విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీఈయూ కార్యదర్శి బెజ్జంకి భిక్షపతి మాట్లాడుతూ, ఎల్ఐసీకి సంబంధించిన విధానపరమైన మార్పులు ఉద్యోగులు, పాలసీదారులు, ఏజెంట్ల ప్రయోజనాలకు ప్రతికూలంగా మారుతున్నాయని అన్నారు. 1956 చట్ట సవరణల ద్వారా విదేశీ పెట్టుబడులకు అవకాశం కల్పించే చర్యలు సంస్థ ప్రాథమిక లక్ష్యాలకు విఘాతం కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ వాటాల విక్రయాలు నిలిపివేసి, ప్రజల విశ్వాసానికి ప్రతీకగా ఉన్న ఎల్ఐసీని మరింత బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు భరోసా కల్పిస్తున్న సంస్థను రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. 1996లో ఉద్యోగానికి దరఖాస్తు చేసుకుని, 1997లో నియామకం పొందిన ఉద్యోగులకు 2012 తర్వాత అమలులోకి వచ్చిన పెన్షన్ నిబంధనల కారణంగా పూర్తి ప్రయోజనం అందడం లేదని తెలిపారు. అర్హులైన ఉద్యోగులకు పూర్తి పెన్షన్ సౌకర్యం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఐసీఈయూ అధ్యక్షుడు జె. రత్నప్రణయ్



మాట్లాడుతూ, ఎల్ఐసీ క్లెయిమ్ పరిష్కారంలో 99.44 శాతం ఫలితాలు సాధించి ప్రజల నమ్మకాన్ని పొందిందన్నారు. దేశ ప్రజలకు సేవలందిస్తున్న సంస్థను బలహీనపరిచే విధానాలను పునఃపరిశీలించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్. రమేష్ ఆధ్వర్యంలో ఉద్యోగులు నినాదాలు చేశారు. సీహెచ్. వెంకన్న, రవీందర్, మధు, కౌసల్య, మల్లేశం, చక్రి, సత్యనారాయణ, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కోటగండి మైసమ్మ బోనాలు

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి కొండ సురేఖ దంపతులు





గీసుగొండ, ఆగస్టు 5 హైదరాబాద్ ఎస్టేట్:
గీసుగొండ మండలం వంచనగిరి గ్రామంలో శ్రీ కోటగండి మైసమ్మ తల్లి, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. వంచనగిరి గ్రామం నుంచి ఆలయం వరకు సంప్రదాయబద్ధంగా నిర్వహించిన బోనాల ఊరేగింపులో మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో కళకళలాడింది. మహోత్సవానికి తెలంగాణ దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం పచ్చని పంటలతో సిరిసంపదలు చాటాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రతి కుటుంబంలో సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. గీసుగొండ సర్పంచ్ వీరగోని రాజ్‌కుమార్ మాట్లాడుతూ, గీసుగొండ గ్రామం అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చెందాలని, గ్రామ ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యం, సుఖశాంతులతో ఎలాంటి కష్టనష్టాలు లేకుండా ఆనందంగా జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఇంట ఐశ్వర్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో బోనాల మహోత్సవం ఘనంగా ముగిసింది.

# ఆదర్శ గ్రామం గంగదేవిపల్లిలో గ్రామసభ

## - అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై విస్తృత చర్చ..
## - ప్రజల భాగస్వామ్యానికి ఎంపీడీవో పిలుపు

గీసుగొండ, ఆగస్టు 5 హైదరాబాద్ ఎస్టేట్:
జాతీయ ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన గంగదేవిపల్లిలో గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కూసం స్వరూప్–రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు ముఖ్య అతిథిగా ఎంపీడీవో శేషు హాజరై గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామసభలో గ్రామాభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, తాగునీటి నిర్వహణ, పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపు, గ్రామంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యలు, సూచనలను సభ దృష్టికి తీసుకురాగా, వాటిపై స్పందించిన అధికారులు, ప్రజాప్రతినిధులు పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఎంపీడీవో శేషు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి ప్రజల






భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ పరిశుభ్రత, పచ్చదనం, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలంతా బాధ్యతగా భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజు, ఉపసర్పంచ్ మేడిద ప్రశాంత్, వాటర్ కమిటీ అధ్యక్షుడు గోనె నాగరాజ్, గ్రామ స్థాయి ఉద్యోగులు, వార్డు సభ్యులు, వివిధ గ్రామ కమిటీల అధ్యక్షులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల నాయకులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







